అల సంద్రపు దారిలో..!

- మూలపేట పోర్టు శంకుస్థాపన కార్యక్రమానికి పోటెత్తిన జనం
- జిల్లా నలుమూలలు నుంచి తరలిన ప్రజలు
- నౌపడ వద్ద సీఎం ప్రసంగానికి విశేష స్పందన



మూలపేట వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు ఇసుక తిన్నెల మీద నుంచి పరుగులు పెడుతున్న పోర్టు ప్రభావిత గ్రామాల ప్రజలు

టెక్కలి/టెక్కలి రూరల్:

మూలపేట పోర్టు శంకుస్థాపనకు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు జిల్లా నలుమూలలు నుంచి అశేష జనవాహిని తరలి వచ్చింది. నవరత్నాల పథకాలతో ప్రతీ కుటుంబానికి మేలు చేసిన సీఎంపై అభిమానాన్ని చాటుకోవడానికి అన్ని దారులు మూలపేట వైపునకే సాగాయి. గ్రీన్‌ఫీల్డ్ పోర్టు శంకుస్థాపనతో పాటు ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులు పునః ప్రారంభం, బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్, వంశధార ఎత్తిపోతల పథకం, పోర్టు నిర్వాసిత కాలనీ శంకుస్థాపన కార్యక్రమాలకు సీఎం శ్రీకారం చుట్టడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఒకవైపు ఎండలు మండుతున్నా అభివృద్ధి ప్రదాత ప్రసంగాన్ని తమ కరతాళ ధ్వనులతో హుషారెత్తించారు.

వృద్ధులు, చిన్నారులతో సహా సభకు హాజరుకావడం ప్రత్యేకతను సంతరించుకుంది.



పోర్టు నమూనాతో సర్వాంగ సుందరంగా సభా వేదిక ప్రాగణం

క్లుప్తంగా

కొత్తపేటలో గడప గడపకూ నేడు

వజ్రపుకొత్తూరు: మండలంలోని కొత్తపేట గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించనున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొంటారని వెల్లడించారు. మండలంలోని నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

త్వరితగతిన నాడు-నేడు పనులు



సూచనలిస్తున్న ఎంఈవో ధనంజయ మజ్జి

కవిటి: మండలంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహిస్తున్న నాడు–నేడు పనులను త్వరితగతిన జూన్ నాటికి పూర్తి చేయాలని ఎంఈవో ధనంజయ మజ్జి సూచించారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలతో అత్యవసర సమావేశాన్ని మండల ఇంజినీర్ సునీల్‌కుమార్‌తో కలిసి బుధవారం నిర్వహించారు. పనులకు సంబంధించి తాజా స్థితిగతులపై సమీక్షించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు.

ఆర్థిక సాయం అందజేత



ప్రిన్సిపాల్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

కవిటి: మండలంలోని రాజపురం ఏపీ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో వంట మనిషిగా పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన అరుణమ్మకు కంచిలి, ఇచ్ఛాపురం, సోంపేట మండలాలకు చెందిన ఆదర్శ పాఠశాలలు నుంచి ఉదారంగా ఆర్థిక సాయం చేశారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి అందజేయాలని కోరుతూ ప్రిన్సిపాల్ ఈశ్వరరావుకు ఇచ్ఛాపురం స్కూల్ నుంచి రూ.10,000, కంచిలి మండలం ఎంఎస్‌పల్లి స్కూల్ నుంచి రూ.18,300, సోంపేట ఆదర్శ పాఠశాల నుంచి 10,000 విరాళాలను బుధవారం అందించారు. దీంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి



మాట్లాడుతున్న హెచ్‌ఎం గోవిందరావు

సోంపేట: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని గొల్లగండి ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం డి.గోవిందరావు అన్నారు. పాఠశాలలో ఫేర్‌వెల్ డే వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బారువ పాఠశాల కాంప్లెక్స్ చైర్మన్ మహంతి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపాలి'



మాట్లాడుతున్న గోవిందరావు

కంచిలి: దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమ యం ఆసన్నమైందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం, సీపీఐ ప్రచార భేరి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతోందని ఆందోళన వ్యక్తం చేశా రు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.మోహనరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు సాలి న నారాయణస్వామి, సీపీఎం నేతలు సంగారు లక్ష్మీనారాయణ, పిట్ట కృష్ణ, గళ్యా రఘు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: కేంద్రంలో బీజేపీ ప్రభు త్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ఆంధ్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని సీపీఎం నాయకులు ఎస్.మోహన్‌రావు, బమ్మిడి అనందరావులు అన్నారు. మండలంలోని నగరంపల్లిలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభజన హామీలో ప్రత్యేక హోదాను విస్మరించి ఆంధ్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. క ప్రజా సంఘాల నాయకులు రావు పాల్గొన్నారు.

వడదెబ్బకు గురవ్వకుండా చర్యలు

కవిటి: ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్న పరిస్థితుల్లో ఉపాధి వేతనదారులు వడదెబ్బకు గురవ్వకుండా చర్యలు తీసుకోవాలని బెలగాం పీహెచ్‌సీ సీహెచ్‌వో మాదిన కృష్ణారావు, హెల్త్ ఎడ్యుకేటర్ మంగమ్మ సూచించారు. మండలంలోని ఆర్.బెలగాంలో చేపడుతున్న ఉపాధి పనుల శిబిరాలను బుధవారం సందర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేత మద్దిలి ఈశ్వరరావు వేతనదారులకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

శివారు ప్రాంతాలకు సాగునీరందించండి



ముఖ్యమంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఎంపీపీ ఉంగ ప్రవీణ

కాశీబుగ్గ: మూలపేట పోర్టు శంకుస్థాపనకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ కలిశారు. జిల్లాలో వంశధార ఎడమ కాలువ నుంచి శివారు నందిగాం, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల రైతులకు నీరు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ఈ పరిస్థితికి కారణమైన వంశధార ఎస్ఈ తిరుమలరావు, ఈఈ శ్రీకాంత్‌పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు ప్రయోజనాల దృష్ట్యా శివారు భూములకు సాగునీరందించాలని కోరారు.

సీఎంను కలిసిన ఇచ్ఛాపురం నేతలు



సీఎంకు వినతిపత్రం అందజేస్తున్న సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి



సీఎంను కలిసిన వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య



సీఎంను కలిసిన ప్రచార విభాగ జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి

ఇచ్ఛాపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మున్సిపాలిటీకి చెందిన నాయకులు సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య, వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగ జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. సాగునీటి పునరుద్ధరణ, పట్టణంలో ఏపీఎస్ ఆర్టీసీ కాంప్లెక్స్ ఆధునికీకరణ, నియోజకవర్గంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు, క్రీడల అభివృద్ధి కోసం స్టేడియం నిర్మాణం, రైల్వే ఎల్‌సీ గేట్ సమస్యకు పరిష్కారంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం లేదా అండర్ పాస్ నిర్మాణం తదితర సమస్యలపై విన్నవించారు.

సమస్యలు పరిష్కరించండి

- సీఎంకు జెడ్పీ చైర్‌పర్సన్ దంపతుల వినతి



సీఎంకు సమస్యలు విన్నవిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్

కంచిలి: జిల్లాలోని సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ పనులకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్ దంపతులు పలు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.

- ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని సోంపేట, కంచిలి, కవిటి మండల కేంద్రాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఇచ్ఛాపురం, సోంపేట పట్టణాల్లో మహిళా డిగ్రీ కళాశాలలను, ఇచ్ఛాపురం పట్టణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని కోరారు.
- సోంపేట మండలంలో ప్రజల ఇబ్బందుల దృష్ట్యా బారువ నుంచి కొర్లాం వరకు, బారువ నుంచి కంచిలి వరకు సోంపేట మెయిన్ రోడ్డు విస్తరిస్తూ రహదారిని వెడల్పు చేయాలని కోరారు.
- ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల్లో నివసిస్తున్న బెంతొరియా ప్రజలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాల జారీకి అధికారులకు సూచించాలని విన్నవించారు.
- నియోజకవర్గంలో విశ్వసముద్ర ఇంజినీర్స్ ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ద్వారా అమలు చేయబడిన పీఎస్‌కే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ అండ్ ప్రాజెక్ట్స్, పీవీటీ లిమిటెడ్ ద్వారా ప్రారంభించబడిన వివిధ రోడ్లు, ఇతర రకాల పనులను పూర్తిచేయడానికి సంబంధిత ఏజెన్సీలకు అవసరమైన ఆదేశాలు ఇవ్వాలన్నారు.
- ప్రతిపాదిత 'కోకోనట్ పార్క్' ఇచ్ఛాపురం నియోజకవర్గం కవిటి మండలంలో ఏర్పాటు చేయలన్నారు.
- కంచిలి మండలం మఠం సరియాపల్లి పీహెచ్‌సీని 30 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి.
- ఇచ్ఛాపురం మండలంలో 11 గ్రోయిన్ల మరమ్మతులు.
- కవిటి మండలం ఇద్దివానిపాలెంలో మత్స్యకారుల ప్రయోజనాల కోసం ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు.
- కవిటి మండలం ఇద్దివానిపాలెం గ్రామం సమీపంలోని మత్స్యకారుల పునరావాస గ్రామం సమీపంలో కేటాయించిన లే అవుట్ స్థలాల్లో ప్రతి లబ్ధిదారునికి రూ.3 నుంచి రూ.4 లక్షల వరకు ప్రత్యేక ప్యాకేజీ మంజూరు.
- కవిటి మండలంలో కొజ్జిరియా–రాజపురం, రాజపురం నుంచి కవిటి రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు.
- శ్రీకాకుళం జిల్లా పరిషత్‌లో కొత్త భవనాలు మంజూరు చేయాలని అభ్యర్థించారు.
- సోంపేట సబ్‌కోర్ట్, ఎంఎంసీ టెక్కలి పవర్ ప్లాంట్ 2,640 మెగావాట్స్ పవర్ ప్రాజెక్ట్ సోంపేటలో 2010 జూలైలో పబ్లిక్, పోలీసు డిపార్ట్‌మెంట్ మధ్య పెండింగ్‌లో కోర్టు కేసులను రద్దు చేయాలని, గత టీడీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 329ని రద్దు చేయాలని, నాగార్జున నిర్మాణ సంస్థ చేపల పెంపకం కోసం భూమిలో నిర్మించిన వాగులను తొలగించాలని కోరారు.
- ఎన్‌హెచ్ 16 నుంచి చీకటి బ్రాంచ్ రోడ్డు వరకు విస్తరించడం, బలోపేతం చేయడానికి రూ.4.25 కోట్లు, పాత ఎన్‌హెచ్ 5 నుంచి జరడా రహదారి వరకు విస్తరించడం, బలోపేతం చేయడం కోసం రూ.3.50 కోట్లు, తులసిగాం, ఈదుపురం గ్రామాల మీదుగా బూర్జపాడు వరకు విస్తరణ, బలోపేతం చేయడానికి రూ.10 కోట్లు, కొరంజిభద్ర, బేసి రామచంద్రాపురం, జె.శాసనాం రహదారి బాతుపురం వరకు విస్తరణ, అభివృద్ధికి రూ.20 కోట్లు, పొత్తంగి మీదుగా కొరంజిభద్ర వరకు రోడ్డుకు రూ.12కోట్లు మంజూరు చేయాలని కోరారు.
- కొబ్బరి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కొబ్బరి రైతులందరికీ ఆర్‌అండ్‌ఆర్ పథకాన్ని మంజూరు చేయాలని విన్నవించారు.
- నియోజకవర్గంలో నివసిస్తున్న రౌతో కులస్తులను బీసీ జాబితాలో చేర్చడానికి పరిశీలించాలన్నారు.
- సోంపేట ఎంపీపీ నిమ్మన దాసు, సోంపేట మేజర్ పంచాయతీ సర్పంచ్, మిగతా వార్డు సభ్యులు అభ్యర్ధన మేరకు సోంపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను కో–ఎడ్యుకేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలగా మార్చాలని కోరారు.
- వలసలను అరికట్టడానికి, వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాలో ఎస్‌ఎంఈల అభివృద్ధికి భరోసా ఇవ్వడానికి 5 వేల ఎకరాల్లో సెజ్ ఏర్పాటు చేయాలని కోరారు.
- సోంపేట మండలం పొత్తంగి రోడ్డు నుంచి జగతి కేశుపురం వరకు 3.5 కిలోమీటర్ల రహదారి కోసం రూ.1.06 కోట్లను మంజూరు చేయాలని కోరారు.

కవిటి: సంతబొమ్మాళి మండలం మూలపేటలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బెందాళం పద్మావతి, కవిటి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కడియాల ప్రకాష్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇవ్వాలని కోరారు.



సీఎంకు వినతిపత్రం అందజేస్తున్న కవిటి మండల కన్వీనర్ ప్రకాష్



సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బెందాళం పద్మావతి



నౌపడ వద్ద సీఎం ప్రసంగానికి చిన్నారితో సహా హాజరైన కుటుంబం



సీఎంకు స్వాగతం పలుకుతున్న సంతబొమ్మాళి జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి

సీఎంకు స్వాగతం



సీఎంకు స్వాగతం పలుకుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు దంపతులు



కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి



మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి



కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాలా



టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఇచ్ఛాపురం రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత వలంటీర్లపై ఉందని ఎంపీడీవో కె.రామారావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బ్యాంక్ మేనేజర్ దినమణితో కలసి ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ లబ్ధిదారులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలని సూచించారు.

లచ్చన్న పోరాటం స్ఫూర్తిదాయకం



మందస: లచ్చన్న, ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం



సోంపేట: గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న శ్రీశయన సంఘ ప్రతినిధులు

మందస: బ్రిటిష్ పాలకులపై సర్దార్ గౌతు లచ్చన్న చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని వక్తలు అన్నారు. మండలంలోని బాలిగాం–హరిపురం జంక్షన్, మందసలో గౌతు లచ్చన్న వర్ధంతి కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాతృభూమి కోసం తెల్లదొరలపై పోరాటం సాగించిన సర్దార్ గౌతు లచ్చన్న కీర్తి, ప్రతిష్టలు అజరామరమన్నారు. కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులున్నప్పటికీ, ప్రాణాలకు తెగించి పోరాటం సాగించిన తీరు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బావన దుర్యోధన, దాసరి తాతారావు, బమ్మిడి కర్రయ్య, దుంకురు తిరుపతి పాల్గొన్నారు.

లచ్చన్న ఆశయ సాధనకు కృషి

సోంపేట: స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్న ఆశయ సాధనకు కృషి చేద్దామని వక్తలు పిలుపునిచ్చారు. నియోజకవర్గ శ్రీశయన సామాజిక వర్గం ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న వర్ధంతి కార్యక్రమాన్ని సోంపేటలో నిర్వహించి, ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సంఘ అధ్యక్షుడు ఎల్.దీనబంధు, సంఘ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు. అలాగే గౌతు లచ్చన్న చిత్రపటానికి జెడ్పీటీసీ తడక యశోద, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు నివాళులర్పించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పిరియా సాయిరాజ్



సంక్షేమ పథకాలు వివరిస్తున్న పిరియా సాయిరాజ్ తదితరులు

కంచిలి: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని డోలగోవిందపురం పంచాయతీ పరిధి డోలగోవిందపురం కాలనీ, రేఖాదేవిపురం గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని, అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, సర్పంచ్ హృషికేశ్‌పాత్రో తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేత

మండలంలోని డోలగోవిందపురం పంచాయతీ పరిధి రేఖాదేవిపురం గ్రామానికి చెందిన టీడీపీ నేత బత్తుల కృష్ణారావు వైఎస్సార్‌సీపీలో చేరారు. కృష్ణారావును పిరియా సాయిరాజ్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కృష్ణారావుతో పాటు మరో ఐదు కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

సోంపేట: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చునని స్థానిక అగ్నిమాపక శాఖాధికారి ఎస్.వరహాలు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోంపేట సామాజిక ఆస్పత్రి ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వైద్య సిబ్బందికి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సామాజిక ఆస్పత్రి సూపరింటెండెంట్ పి.దుర్యోధన, వైద్య సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



సోంపేట: అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖాధికారులు